www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 7 | బుధవారం | 11, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## బయోసైన్స్, కృత్రిమ మేధలో
# పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య):** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా



అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని,

మిగతా 2లో..

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్





**హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య):** తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకు పైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు

మిగతా 2లో..





# సినిమా సిటీగా హైదరాబాదును
# రాజధానిగా తీర్చిదిద్దాలి

- డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయండి
- 14న గద్దర్ సినిమా అవార్డులు అంగరంగ వైభవంగా నిర్వహించాలి
- సినిమా రంగ సమగ్ర అభివృద్ధి సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య):** సినిమా సిటీకి హైదరాబాద్ నగరాన్ని రాజధానిగా మార్చేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క సమాచార శాఖ కమిషనర్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మంత్రులు, సబ్ కమిటీ సభ్యులైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదును సినిమా సిటీగా అభివృద్ధి చేసి, దేశ, విదేశాల నుంచి సినిమా రంగ ప్రముఖులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో సినిమా షూటింగ్ చేయాలంటే పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ వంటి వివిధ శాఖల నుంచి విడివిడిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది, ఫలితంగా సినీ పరిశ్రమ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు, ఈ సమస్యను పరిష్కరించాలని పెట్టాలని సబ్ కమిటీ నిర్ణయించింది.

మిగతా 2లో..

## ప్రపంచదేశాల ముందు
# పాక్‌ను దోషిగా నిలబెట్టారు

- మీ వాదన అద్భుతం!
- పార్టీలు, రాజకీయాల కంటే దేశం ముఖ్యమని చాటారు
- అందరూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలి
- శశిథరూర్ భుజం తట్టిన మోదీ
- ఎంపీల బృందానికి ప్రధాని మోదీ కితాబు

**ఢిల్లీ:** "మీరు దేశం కోసం చేసిన కృషి, తపనను దేశం గుర్తించింది. మీ వాదనా పటిమ, విశ్లేషణతో పాక్ కుట్రబుద్ధిని ప్రపంచదేశాలకు చాటారు. మన వైపు కన్నెత్తిచూసే వారికి మీ వాదన ఒక హెచ్చరికగా పనిచేసింది. పార్టీలు, రాజకీయాలు పక్కనపెట్టి దేశం కోసం మీరు పనిచేసిన తీరును అభినందిస్తున్నా"ని ప్రధాని మోదీ ఎంపీల బృందాన్ని ప్రశంసించారు. పాకిస్తాన్‌పై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి.. వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బృందాల సభ్యులను ప్రధాని మోదీ

మిగతా 2లో..



## పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్

**హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య):** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు

మిగతా 2లో..



## నేడు కాళేశ్వరం కమిషన్
# ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**గజ్వేల్,జూన్10(వార్త వేదిక సూర్య):** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం

మిగతా 2లో..

## నల్గొండ అభివృద్ధిలో
# రింగ్ రోడ్డు గేమ్ చేంజర్



- నల్గొండ రింగ్ రోడ్డు పనుల్లో వేగం పెంచండి
- భూములు ఇచ్చేందుకు రైతులు,ప్లాట్ ఓనర్స్ ముందుకు వచ్చారు
- అభివృద్ధి కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చిన వారి త్యాగం గొప్పది
- వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు
- వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయండి
- ఇప్పుడైనా,ఎప్పుడైనా నల్గొండ అభివృద్దే నా మొదటి కర్తవ్యం
- జిల్లా కలెక్టర్,ఆర్ అండ్ బి,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణ రింగ్ రోడ్డుపై డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, NHAI రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,ఆర్డీవో అశోక్ రెడ్డి, పి.ఎస్ చంద్ర మోహన్,ఆర్ అండ్ బి ఎస్.ఈ ధర్మారెడ్డి,డి.ఈ మురళి,డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. "నల్గొండ అభివృద్ధిలో ఈ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్ కాబోతుంది. భూములు ఇచ్చేందుకు రైతులు, ప్లాట్ ఓనర్స్ ముందుకు వచ్చారు. అభివృద్ధి కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చిన వారి త్యాగం గొప్పది.వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయండి. ఇప్పుడైనా, ఎప్పుడైనా నల్గొండ అభివృద్దే నా మొదటి కర్తవ్యం. జిల్లా కలెక్టర్,ఆర్ అండ్ బి,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలి." అని మంత్రి ఆదేశించారు.

పాన్ గల్,కొత్తపల్లి, అర్జల్ బావి,మర్రిగూడ ప్రాంతాల్లో భూసేకరణ పూర్తయిందని, భూ సేకరణ డబ్బులు చెల్లించాల్సి ఉందని..అట్లాగే నల్గొండ అర్బన్,మామిళ్ళగూడ ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేసి డబ్బులు భూమి కోల్పోయిన వారి ఖాతాల్లో జమ చేసేందుకు ఖాతాల వివరాలు సేకరించామని మంత్రికి అధికారులు వివరిం చారు. భూమి కోల్పోయిన వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసే ఏర్పాట్లు చేయాలని NHAI రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్‌ను మంత్రి ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తానని, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. భూములు కోల్పోతున్న వారి ఖాతాలో ఖచ్చితంగా వెంటనే డబ్బులు జమ కావాలని,క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి పారదర్శకతో వ్యవహరించాలని మంత్రి కోమటి రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అధికారులకు సూచన చేశారు.



# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా

**హైదరాబాద్, జూన్10 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ప్రపంచదేశాల ముందు
# పాక్‌ను దోషిగా నిలబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

అభినందించారు. మీ అద్భుతమైన వాదనాపటిమతో పాక్‌ను దోషిగా నిలబెట్టారని ఎంపీలను ప్రశంసలతో ముంచెత్తారు. ప్రధానమంత్రి మోదీ మంగళవారం ఎంపీలతో సమావేశమ య్యారు. ఈ సంద ర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచు కున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు.

ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు. ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారు. ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.

## సినిమా సిటీగా హైదరాబాదును
# రాజధానిగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ శాఖల నుంచి ఇవ్వాల్సిన అనుమతులను ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో ఒక అధికారిని నియమించి వారి ద్వారా అన్ని శాఖల నుంచి అనుమతులు త్వరితగతన ఇప్పించేలా సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో షూటింగులు జరగడం మూలంగా పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాలు ఇతర వస్తువులు అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారు సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ నేపథ్యంలో ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు గతంలో రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు మంజూరు చేసింది, ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి వాటి వివరాలను వచ్చే సమావేశం నాటికి తీసుకురావాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించారు. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటుచేసిన RCS కమిటీనీ వచ్చే సమావేశానికి పిలిపించాలని సూచించారు. ఈనెల 14న ఏర్పాటు చేస్తున్న తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఫంక్షన్ ను న భూతో.. న భవిష్యత్తు అన్నట్టుగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ రంగ ప్రముఖుల అందరిని ఆహ్వానించాలని, తెలుగు సినిమాతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సినీ నటులను గుర్తించి ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. సమావేశంలో Fdc చైర్మన్ దిల్ రాజు, హోం శాఖ స్పెషల్ సిఎస్ రవి గుప్తా, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఎఫ్డిసి డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను
# అవమానించిన అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

## విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

హైదరాబాద్,జూన్10 (వార్త వేదిక సూర్య): విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు



పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు..

చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

(మొదటి పేజీ తరువాయి)

ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశు సంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

### ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు
### గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి
### ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క

హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య): ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమ భవన్‌లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు




సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందామన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఎ గోడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, ట్రైబల్ దేవాలయాలను దర్శించు కున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళు ,, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్‌లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు చేశారు. 20 రకాల ట్రైబల్ వంటకాలు ను అందుబాటు లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఎ లతో కలిసి సీతక్క వీక్షించారు.

## రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్
### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్,జూన్10(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అను గుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరి గిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.

హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారం భించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధి దారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారని దానం చెప్పారు. జీహెచ్ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు.

నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉప్పల శ్రీనివాస్ గుప్త



**ఎల్ బి నగర్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తని నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటన జారీ చేసింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకులు శ్రీమతి సోనియా గాంధీకి మరియు రాహుల్ గాంధీకి, జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ కి, తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షీ నటరాజన్‌కి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి అని ఆర్య వైశ్య బిడ్డగా నాకు అవకాశం కల్పించారు అని ఉత్సాహం నింపారని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు మరియు నాయకులను కలుపుకుంటూపోతాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

## గణేష్ నగర్ అంగన్‌వాడీని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

### - పోషకాహారంపై అసంతృప్తి వ్యక్తం

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో గణేష్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సులేమాన్‌నగర్ కార్పొరేటర్ అభ్యర్థి ఏర్వ సరిత మహేష్‌తో పాటు నేతలు భూదేవి, అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, గర్భిణీ మహిళలకు పంపిణీ



చేస్తున్న గుడ్ల నాణ్యతను వారు సమీక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ఆరోగ్య తెలంగాణ అనే నినాదాన్ని మరిచి, రాష్ట్రాన్ని "అనారోగ్య తెలంగాణ"గా మార్చేశారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు మరియు గర్భిణీ తల్లులకు నాసిరకం గుడ్లు, సరఫరా చేస్తున్నారని ఆరోపించారు..

## బిఎస్ మక్తలో రేషన్ కార్డు విచారణ సమావేశం



**సికింద్రాబాద్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మంగళవారం మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ పిలుపు మేరకు సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బిఎస్ మక్త లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల సరిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డు విచారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోఫెల్, అక్తర్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ మరేడ్పల్లిలో కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన




**సికింద్రాబాద్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఎంఆర్ఓ భూమయ్య ఆదేశాల మేరకు మంగళవారం ఈస్ట్ మరేడ్పల్లి అంబేద్కర్ నగర్, పలు ప్రాంతాల్లో సర్వేను మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా ప్రశాంత్ జైన్ పాల్గొన్నారు.

## ఈతను పాఠ్యాంశంగా చేర్చాలి

### పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్

**సూరారం, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** గాంధీభవన్లో ప్రజల సమస్యలపై వినతి పత్రాలు తీసుకుంటున్న సందర్భంలో పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వారిని కలిసి ఈతను పాఠ్యాంశంగా చేర్చాలని ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజుకి, మరియు వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లాకి వినతిపత్రం సమర్పించారు. ఈతను పాఠ్యాంశంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పించాలని విద్యాశాఖ తెలియపరచాలని కోరారు.



వారు స్పందిస్తూ తప్పనిసరిగా విద్యాశాఖతో మరియు ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్య అంశంలోవచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఇది నిజంగా ముఖ్యమైన సమస్యని ఎంతోమంది విద్యార్థులు ఈత రాక బలి అవుతున్నారని వారు విచారం వ్యక్తపరచడం చేశారు. కావున ఇకనైనా ఈ సమస్యను పరిష్కరిస్తారని నేను ఆశిస్తున్నానని, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు.

# "పంతులు"పై పర్యవేక్షణ

### 12 నుంచి బడులు షురూ

### ఇప్పటికే ప్రారంభమైన బడిబాట

**రంగారెడ్డి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** నేను పంతుల్ని నా ఇష్టం వచ్చినట్టు వస్తాను.. నా ఇష్టం వచ్చినప్పుడు పాఠశాల నుంచి బయటికి వెళ్లిపోతాను అనే వైఖరి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బడిపంతులకు చెక్కు పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు నడుంబిగించింది ప్రభుత్వం. అందుకు బడి పిల్లలకు చదువు చెప్పే బడి పంతులపై ప్రభుత్వం పర్యవేక్షణ చేసేందుకు అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన చేస్తోన్న పంతుల్ల పై నిఘా



పెంచింది. పంతుల్లు బడులకు వచ్చి పిల్లలతో కలిసి నిర్వహించే కార్యక్రమాలు పిల్లల నడుచుకొనే తీరును పరిశీలించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించింది. పాఠశాలల్లో సమయపాలన పాలించని పంతులపై ఇకనుంచి కొరడా జలిపించనుంది. విద్యార్థుల విద్యా బోధనలో నిర్లక్ష్యం వహించిన బడిపంతులకు ఒకటి రెండుసార్లు హెచ్చరించి మూడోసారి నిబంధనలు పాటించని బడిపంతులపై సస్పెన్షన్ వేటు వేయడానికి అయినా సిద్ధంగా ఉండేందుకు ఏర్పాట్లు జరిపింది. అంతే కాక ఆయా సీనియర్ బడి పంతులు నుంచి విద్యాశాఖ డైరెక్టర్ వరకు గల వివిధ శ్రేణుల అధికారులు ప్రతిరోజా కనీసం ఏదో ఓ ప్రభుత్వ బడిలో పర్యవేక్షణ నిర్వహించలనే నిబంధనను తీసుకొచ్చింది. బడి పంతులపై పర్యవేక్షణ చేస్తే పనితనంలో మార్పు వస్తుందన్న ఆశాభావం ప్రభుత్వానికి కల్గినట్లు తెలుస్తుంది. అయితే ఇప్పటికే ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించనున్నారు. ఇంటింటి సర్వే నిర్వహించనున్న పంతుల్లు విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. పాఠశాలల్లో చేర్పించుకుంటున్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్‌చే అవార్డులు అందుకున్న ప్రతిభ స్కూల్ విద్యార్థులు

**జిన్నారం, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** సంగారెడ్డి జిన్నారంలో గల స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం క్యాష్ అవార్డులు అందుకున్నారు. పటాన్చెరువు నియోజకవర్గం స్థాయి ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు పది పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సమక్షంలో క్యాష్ అవార్డులను అందించి ప్రశంసించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖిత, అక్షయ, లోహిత్ కుమార్, పవన్ కుమార్ ల బృందాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు అందుకున్నారు.



పటాన్చెరు నియోజకవర్గస్థాయి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలను పదవ తరగతిలో సాధించిన విద్యార్థులను అభినందిస్తూ క్యాష్ అవార్డులతో ప్రోత్సహించే కార్యక్రమాన్ని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేకంగా నిర్వహించారు.

ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పలువురు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందంటూ ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల కృషి పట్టుదల ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు.

# కేంద్ర మాజీ మంత్రి చేతులు మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్న యాదగిరి

**చందానగర్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బద్దుల యాదగిరి (యాదయ్య) గత 25 సంవత్సరాలుగా పారా మెడికల్ విభాగంలో అనెస్టీసియా టెక్నీషియన్ గా మరియు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా వైద్య విభాగంలో ఆయన చేస్తున్న సేవలకు గాను ది ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నుండి మెడికల్ అండ్ సోషల్ సర్వీస్ కేటగిరీలో గౌరవ డాక్టరేట్ ను కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి కరకమలములచేత అందుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారి మాట్లాడుతూ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం గౌరవ డాక్టరేట్‌ను పొందిన ప్రముఖులు ఆయా రంగాలలో నిష్ణాతులు కావడం చేత అలాంటి వారి సేవలను గుర్తిస్తూ చిరస్మరణీయం చేస్తూ గౌరవ డాక్టరేట్లను అందజేయడం జరుగుతుంది ఇది కేవలం గౌరవార్థం మాత్రమే వినియోగించుకోవాలి.

గౌరవప్రదంగా మరింత అంకితభావంతో సేవలను ఆయా రంగాలలో తమ నిపుణతను ఇనుమడించుకునేందుకు ఈ డాక్టరేట్ ను వినియోగించుకోవాలనీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టరేట్‌ను పొందిన సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వైద్య విభాగంలో మరియు సామాజిక సేవ విభాగంలో మరిన్ని సేవలను అందించేందుకు ఈ గౌరవ డాక్టరేట్ తనకు మరింత ప్రోత్సాహాన్ని నూతన ఉత్సాహాన్ని అందించ గలదు అన్నారు తనపై






మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సహోద్యోగులు ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరి సేవా స్ఫూర్తికి అందిన అరుదైన గౌరవం అందుకు వారు సంపూర్ణ అర్హులని చెప్పడం అతిశయోక్తి కాదు అంటూ డాక్టర్ యాదగిరి బద్దుల కు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ ఆలూరి విల్సన్, హాస్యబ్రహ్మ బిరుదాంకితులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ శంకర్ నారాయణ, సీనియర్ సూపర్డెంట్ సిటీ సివిల్ కోర్ట్ డాక్టర్ పివిపి ఆంజనీ కుమారి, డాక్టర్ రామకృష్ణ చంద్రమౌళి సీనియర్ రైటర్ అనాలసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ పాఠశాలలో కొంపల్లి జగదీష్ సేవా స్ఫూర్తి

### - సమస్యల పరిష్కారానికి పిలుపు

**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నవయువ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ ఆధ్వర్యంలో ఒక బృహత్తర పరిశుభ్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణలోని పనికిరాని వస్తువులు, వ్యర్థాలను తొలగించడంతో గ్రౌండ్ విశాలంగా, శుభ్రంగా మారి,



విద్యార్థుల క్రీడలకు అనుకూలంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ...నవయువ యూత్ క్లబ్, ముఖ్యంగా కొంపల్లి జగదీష్ చొరవకు మా పాఠశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి నిస్వార్థ సేవతో మా పాఠశాల ఆవరణ చాలా పరిశుభ్రంగా మారింది అని కొనియాడారు.



అయితే, పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలను ఆమె తీవ్ర ఆవేదనతో ప్రస్తావించారు. "మా పాఠశాలలో బోర్ (తాగునీటి సౌకర్యం), సరైన బాత్రూమ్‌లు లేకపోవడం విద్యార్థుల ప్రాథమిక హక్కులను కాలరాస్తోంది. దీనికి తోడు, బయటి డ్రైనేజీ నీరు తరచుగా పాఠశాల లోపలికి ప్రవేశించడం, హ్యాండ్‌వాష్ వద్ద టాప్‌లు లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థుల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఈ కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుడు మహేశ్వర్ సైతం మాట్లాడుతూ...పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించగలరు. ఈ లోపాలను సరిదిద్దడానికి దాతలు ముందుకు రావాలని కోరుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి , ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ ... తమ క్లబ్ యువతను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పును తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. నేతాజీ నగర్ పాఠశాల అభివృద్ధికి మా వంతు కృషి చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాము. స్థానిక నాయకులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఈ పాఠశాలకు



అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ అత్యవసర సమస్యల పరిష్కారానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

# మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి

### - ఎస్సై రాములు నాయక్

**ఎల్ బి నగర్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మహిళలు ఎల్లప్పుడూ ధైర్యంగా ఉంటూ పోకిరిల నుండి తమను తాము కాపాడుకోవాలని రాచకొండ ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై కే. రాములు నాయక్ అన్నారు. రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, రాచకొండ యస్ఓటి ఎల్బినగర్ ఇంచార్జ్ అడిషనల్ డిసిపి యండి షాకీర్ హుసేన్ సూచనల మేరకు మంగళవారం ఎల్బినగర్ లోని వాసవి ఆనంద నిలయం కన్స్ట్రక్షన్ లో మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు.




ఈసందర్భంగా శ్రామికులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, చిన్నారులపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, బలవంతపు వ్యభిచారం ద్వారా వేరే దేశాలకు అమ్మేయడం, బిక్షాటన, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టిజింగ్ తదితర అంశాలతో పాటు కొత్తచట్టాలు బి ఎన్ ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏలపైన వివరించారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో, బస్సులలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానం అనిపిస్తే డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. మహిళలు పలు జాగ్రతలు పాటించి ముందుకు సాగి ఎట్టి పరిస్థితి లోను ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 & రోడ్ సేఫ్టీ ముందు జాగ్రత్త చర్యల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై రంగారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## పలు సమస్యలపై శారదా నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల కోరిక మేరకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. శారదా నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో అదనపు అంతస్తు నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే మరికొన్ని పనులు పెండింగ్ లో ఉండడం జరిగింది అని గుర్తు చేశారు.దానిలో భాగంగా పెండింగులో ఉన్న మూత్రశాలలు, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కుక్కల బెడద ఉందని కాలనీవాసులు పిర్యాదు చేశారు. వెంటనే సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి సిబ్బందిని పంపాలని ఆదేశించారు.అలాగే చిన్నపాటి వర్షానికి కాలనీ మొత్తం వరదనీటితో మునిగిపోతుంది అని తెలిపారు.దానికి కూడా తగు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి, భాస్కర్ సాగర్, దీపావళి శ్రావణ్, గుజ్జ జగన్ మోహన్, గుత్తా లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్, మధు, లక్ష్మణ్, ఇంద్రకరణ్ రెడ్డి మరియు కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

# బడి మనదే...బాధ్యత మనదే

**- స్కావెంజర్స్ పాఠశాలలో బాధ్యతతో పని చేయాలి**



**రామన్నపేట, జూన్ 10(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల స్థాయి స్కావెంజర్స్ శిక్షణ ను మంగళవారం నాడు రామన్నపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి గవ్వ జ్యోతి ప్రారంభిస్తూ స్కావెంజర్స్ పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్స్ ల విషయంలో పరిశుభ్రత పాటించాలని, ఈ విద్యా సంవత్సరం పర్యవేక్షణ యంత్రాంగం స్కూల్ విజిట్స్ కూడా చేస్తారు కాబట్టి పాఠశాలలలో పారిశుధ్యత సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

ఈ శిక్షణ కు రిసోర్స్ పర్సన్ గా సిలివేరు అనిల్ కుమార్ వ్యవహరించి, సిలివేరు అనిల్ కుమార్ స్కావెంజర్స్ శిక్షణ ను ఉద్దేశించి మాట్లాడుతూ బడి మనదే, బాధ్యత మనదే అనే విధముగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కావెంజర్స్ మరియు మధ్యాహ్న భోజన వర్కర్స్ అందరూ కలిసి పనిచేసి పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. స్కావెంజర్స్‌కు వచ్చిన వేతనాలు పూర్తిగా స్కావెంజర్స్‌కే చెల్లించాలని, టాయిలెట్స్ క్లీనింగ్ లిక్విడ్స్‌కు సంబంధించిన ఖర్చును స్కావెంజర్స్ వేతనంలో నుండి ప్రధానోపాధ్యాయులు తీసుకోకుండా, ఆ ఖర్చులు స్కూల్ కంపోసిట్ గ్రాంట్ లో నుండి తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాల తరగతి గది లో క్లోజ్డ్ డస్ట్ బిన్స్ ఉండాలని, పిల్లలు అన్నం తిన్న తరువాత వాటర్ టాప్స్ వద్ద క్లీన్ చేయాలని, పాఠశాల కాంపౌండ్ వాల్ పరిసరాలలో చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి స్కావెంజర్, మధ్యాహ్న భోజన వర్కర్స్ కి డ్రెస్సింగ్ కిట్ అఫ్రాన్, హెడ్ కవర్, మాస్క్, షూస్, చేతి గ్లోవ్స్ లు ధరించాలని, ప్రతి స్కావెంజర్ క్లాస్ రూమ్స్ ఊడ్చుడానికి సన్నని చీపురును, స్కూల్ గ్రౌండ్ ఊడ్చుడానికి కొబ్బరి పుల్లల చీపురును, తరగతి గదులను, గోడలను క్లీన్ చేయడానికి బూజు కర్రను, బండలు క్లీన్ చేయడానికి మాప్ స్టిక్ లను ఉపయోగించాలని అన్నారు.




## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి
# నందులాల్ అగర్వాల్ తక్షణమే క్షమాపణచెప్పాలి

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా**

**రామన్నపేట, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** కొత్తగూడెం గడ్డపై తాడిత పీడిత జనాల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల,బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, మండల సహాయ కార్యదర్శి ఎర్ర.రమేష్ గౌడ్ ఆరోపించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేస్తూ రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఊట్కూరి నర్సింహ్మా. మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నాడని ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీ లేని పోరాటం సాగించిన నీతి నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు యోధుడని, ఆవగింజంత కూడా అవినీతి మరక అంటని జననేత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి



ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందాడని అన్నారు.

ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేశారని ఆ పిటీషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి నేడు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటీషన్ కొట్టివేసిందని అన్నారు.ఈ తీర్పు కమ్యూనిస్టుల నిబద్ధతకు నిజాయితీకి విలువలకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగే విధంగా ఉంటుందని అన్నారు.

తక్షణమే నందులాల్ అగర్వాల్ కూనంనేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు వీరమళ్ళ వెంకటయ్య, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**రామన్నపేట, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మేడి శ్రీనివాస్ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నీటిపారుదల కార్యనిర్వాహక రిటైర్డ్ ఇంజనీర్ బొడ్డు సురేందర్ రావు (సాలయ్య) 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా సంకినేని వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** భా.జ.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా మోత్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మా (శారదా) క్లినిక్‌లో రోగులకు బా.జ.పా. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పండ్లు, బెడ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భా.జ.పా.పట్టణ అధ్యక్షురాలు చాలా మంజులా రెడ్డి మాట్లాడుతూ పేద వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సేవ చేసే గుణంలో సంకినేని ఒకరిని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాజ.పా పట్టణ ఉపాధ్యక్షురాలు మరాటి విజయలక్ష్మి,కందుకూరి ప్రకాష్. ఆరే శ్రీనివాస్, కొత్తకొండ ఉషారాణి,



ప్రధాన కార్యదర్శులు అన్నెపు సత్యనారాయణ, ముత్తినేని తిరుమలేష్, తీగల శ్రీధర్ గౌడ్, మాధ సోమేశ్వరి, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, పట్టణ నాయకులు నిలిగొండ మత్స్య గిరి రమణ అండెం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గంతోనే సమస్యలు పరిష్కారం

**- ఈ నెల 14న జరిగే లోకాదాలతో వినియోగించుకోవాలి**

**- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్10 (వార్తా వేదిక సూర్య):** రాజీ మార్గమే రాజ మార్గం అని, ఈ నెల 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన సమన్వయం మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ





క్షణికావేశంలో కొన్ని నేరాలు చేస్తుంటారని ఆ నేరాలను గుర్తించి నేరస్తుల మరియు ఫిర్యాదుదారు యొక్క సమయాన్ని కాపాడుకునే విధంగా రాజీమార్గమే రాజ మార్గమని ఆ విధంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు లోక్ ఆదళతును వినియోగించుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య, మోత్కూర్ ఎస్ఐ నాగరాజు, అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళితుడని ఓర్వలేకనే ఎమ్మెల్యే సామేల్‌పై ఆరోపణలు



**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గంలో ఏడాది న్నర కాలంలో 1400 కోట్లతో దినదిన అభివృద్ధికి దూసుకుపోతున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌ను లిక్కర్ స్కామ్ చేశారని ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ఎస్సీ, ఎస్టీ, బీసీ జిల్లా నాయకులు చింత గణేష్ మాదిగ ప్రశ్నించారు. మంగళవారం నాడు నాడు ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పేద ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహించి.... తెలంగాణ మలి దశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన మందుల సామెల్ కు మంత్రి పదవి రాకుండా కొంతమంది కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బి ఆర్.ఎస్. పార్టీలో 22 ఏళ్లుగా పనిచేసిన సామేల్ కు ఆ పార్టీ గుర్తింపు లేకపోవడంతో ఏడాదిన్నర క్రిందట నికాస్రైన సామేల్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి తుంగతుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా నియోజకవర్గం కేటాయించడంతో 52,000 వేల ఓట్లతో బంపర్ మెజార్టీతో గెలిచిన సామేల్‌పై అవాకులు చెవాకులు పేలితే సహించేదేలేదని గణేష్ మాదిగ హెచ్చరించారు.

# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**వలిగొండ, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో మండలంలోని వివిధ గ్రామాలలోని పేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా పేదలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని, ప్రస్తుతం పేదలకు సన్నబియ్యం పంపిణి, పేద విద్యార్థులకు 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు అయిందని, గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ప్రస్తుత మన ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు, మండలానికి 586 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక సాగునీటి కాల్వలకు 500 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వెంటనే



కాల్వలను అభివృద్ధి పరిచి త్వరలో సాగు నీరు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంతరెడ్డి పాలనలో నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరీ అయ్యాయని, ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా ఇండ్లు లేని నీరు పేదలకు పంపిణి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఇండ్లు రానివారు సందేహ పడాల్సిన బాధ లేదని, అర్హులైన ప్రతి వారికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం కూలిపోయే ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్, మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి నూతి రమేష్, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, వలిగొండ పిఎసిఎస్ ఛైర్మెన్ సురకంటి వెంకటరెడ్డి,నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, బాథరాజు బాల్ నర్సింహా, గుఱ్ఱం లక్ష్మారెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాజేశ్వర్, వంగాల అశోక్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

తేదీ : 10/05/2025, మంగళ వారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 30,48,219/-**

శ్రీ స్వామి వారికి 1000 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 50,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,44,836/- |
| కైంకర్యములు | - | 4,002/- |
| సుప్రభాతం. | - | 14,700/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,06,400/- |
| వ్రతాలు | - | 1,05,600/- |
| వాహన పూజలు | - | 6,200/- |
| VIP దర్శనం | - | 4,35,000/- |
| ప్రచారశాఖ | - | 22,000/- |
| పాతగుట్ట | - | 28,630/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,56,500/- |
| యాదఋషి నిలయం | - | 1,40,920/- |
| సువర్ణ పుష్పార్చన | - | 69,000/- |
| శివాలయం | - | 6,000/- |
| శాశ్వత పూజలు. | - | 2,500/- |
| పుష్కరణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 13,05,440/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 26,227/- |
| విమాన గోపురం | - | ---- |
| లీజెస్ | - | 1,08,206/- |
| ఇతరములు | - | 15,108/- |






# దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవండి

**బిఆర్ఎస్ నాయకులకు బీర్ల ఐలయ్య సవాల్**

**మోటకొండూర్/వార్తా వేదిక సూర్య:** బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవాలని, ఆలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ శ్రేణులు అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి





చెక్కుల పంపిణీ ఇందిరమ్మ గృహ నిర్మాణం మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చితే కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ సంవత్సరానికి 25 శాతం చొప్పున నాలుగైదు సంవత్సరాలు ఇస్తే వడ్డీలకు కూడా సరిపోలేదని రేవంత్ రెడ్డి హయాంలో ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ప్రస్తుతం మోటకొండూర్ మండలానికి 400 ఇండ్లు మంజూరు చేసినట్లు, మిగతావారికి కూడ రెండో విడుతలో మంజూరు అవుతందని ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ఇండ్ల మంజూరులో ఎవరికీ ఒక్క రూపాయి కూడ ఇవ్వవద్దని, అవినీతి అక్రమాలకు తావు లేదని ఎవరైన డబ్బులు అడ్గితే తనకు నేరుగా ఫోన్ చేయాలని అన్నారు. గత ప్రభుత్వం మండలం ఏర్పాటు చేసినప్పటికీ మండల కార్యాలయాల నిర్మాణం చేయలేదని, తన హయాంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరి చేయించినట్లు పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, ఎంపీడీవో ఇందిర, తాహసిల్దార్ నాగ దివ్య, ఏపిఎం సత్యనారాయణ, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ రంగయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు

**గట్టుప్పల, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ని సన్మానించిన బీజేపీ నాయకులు హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి పార్టీ నల్గొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ రాపోల్ గోపీనాథ్ , BMS నాయకులు సంగం రమేష్, బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షుడు పంకేర్ల వెంకటేష్ యాదవ్, గట్టుప్పల్ మండలం బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షుడు వీరుమళ్ళ రాజు గౌడ్ బిజెపి మండల కార్యదర్శి మాదగోని బిక్షం గౌడ్ భూతు అధ్యక్షుడు బెలిజ శంకర్ మండల నాయకుడు ఆవురోజు నరసింహ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ఇందిరాల గ్రామం మో ్రి వా ని కుంట తండాలో రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణం మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు పోతరాజుల విన్యాసాల మధ్య గొప్ప వాయిద్య మధ్య. అంగరగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్ ,పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ బండి



కృష్ణ,మండల నాయకులు నోముల మాధవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్ ధర్మకర్తల మండలి ఇస్లావత్ రాజు నాయక్, బరమావత్ శ్రీకాంత్ నాయక్, గుగులోతు మహిపాల్ నాయక్, కేశవత్ వీరయ్య నాయక్, ధరావత్ ప్రవీణ్ నాయక్, దిరావత్ పరమేష్ నాయక్, గుగులోతు దేవా నాయక్, ధరావత్ రవి నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ పి శ్రీని వాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని దంతూరు గోస్కొండ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏడు గురు సమస్యలపై దరఖాస్తులు అందించారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గోస్కొండ గ్రామంలో నాయబ్




తహసిల్దార్ నాగేశ్వరరావు సభ కార్యక్రమాన్ని నిర్వహించగా అక్కడ మూడు దరఖాస్తులు ప్రజల వద్ద నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై వెంకట్ రెడ్డి. ఏఆర్ఐ సత్యనారాయణ రెడ్డి మండల . ఎంపీటీసీల పో రం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్. గ్రామ శాఖ అధ్యక్షులు గోరుగంటి రవీందర్. మా కో ల శ్రీనివాస్ ,సిద్ధ గొని లింగస్వామి, . తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును పరిశీలిస్తాం: తహశీల్దార్

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** భూ సమస్యలలో భాగంగా రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తులను పరిశీలించి, రైతుల న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పి.జ్యోతి తెలిపారు. మంగళవారం నాడు మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సును నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్ ఐ. లు జె.సుమన్, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్ర కుమార్, సర్వేయర్ ఖాజా అహ్మద్, రికార్డుఅసిస్టెంట్లు దాసరి వీరన్న, బుంగ చరణ్ రాజ్, రెవిన్ సిబ్బంది నర్సింహ్మా, స్వామి తదితరులు పాల్గోన్నారు.









# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆ రెండు గ్రామాలు..

- గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీకి మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే....
- టెక్నాలజీ మారిన రెండున్నర దశాబ్దాలుగా ఆ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు
- జామచెట్ల బావి కొండాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై "వార్తా వేదిక సూర్య దినపత్రిక" ప్రత్యేక కథనం

**మోత్కూరు,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధికి సుమారుగా 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండాపురం, రెండు కిలోమీటర్ల దూరం ఉన్న జామచెట్లబావి ప్రజలు ఆ గ్రామాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఈ రెండు గ్రామాల జనాభా 800 పైగా ఉన్నారు. ఈ మారుమూల ప్రాంతాలకు గత 30 ఏళ్ల క్రితమే ఈ గ్రామాల గుండా జనగాం, ఆలేరు బస్సులు వెళ్లేవి. సుమారుగా 40 ఏళ్ల క్రితమే మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి ఏర్పాటు కాకముందు ఆ"యా గ్రామాల నుంచి అప్పట్లో టెంపో సర్వీసులు నడిచేవి.

### అభివృద్ధికి ఆమడ దూరంలో జామచెట్లబావి



జామ చెట్ల బావి మోత్కూరు మేజర్ గ్రామపంచాయతీ ఉన్న సమయంలో మా స్వగ్రామమైన జామచెట్ల బావి (సుమారుగా నాలుగు దశాబ్దాల క్రితమే) . యాదగిరిగుట్ట, జనగాం బస్సు డిపోల చెందిన రెండు గ్రామాల బస్సులు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళలో నడిచేవి. దీనికి తోడు రెండు బస్సులు నైట్ హాల్ట్ బస్సులు ఉండేవి. ఆ సమయంలో రానున్న అతి కొద్దికాలంలోనే మా గ్రామం అభివృద్ధి చెందుతుందని భావించాం.. కానీ..... నాటి నుండి నేటి వరకు నాలుగు దశాబ్దాలు గడుస్తున్న గ్రామపంచాయతీ నుంచి ఐదేళ్ల క్రితం మున్సిపాలిటీకి మారిన మా గ్రామంలో ఏలాంటి అభివృద్ధి నోచుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడికే మారింది.

- బీసు లింగయ్య గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు

ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తమ నియోజక వర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని చెప్పుకొస్తున్న ప్రజా ప్రతినిధులు ఎన్నికైన తర్వాత వారి మాటలు నీటి మూటలే తయారయ్యాయని ఆ"యా గ్రామస్తులు అంటున్నారు. నాలుగు దశాబ్దాలుగా ఈ రహదారి( బి.టీ.) లేక మట్టి రోడ్డులే వీరికి ధిక్కైయింది. దీనికి తోడు ఆయా గామ ప్రజలకు సరైన నీటి వనరులు లేక బోర్లన్ని ఎండిపోయి వ్యవసాయ రైతులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. తద్వారా సాగునీటి కష్టాలు ఏర్పడి మూగజీవులకు సరైన నీరు దొరకక అల్లాడిపోతున్నాయి. ఈ నాలుగు దశాబ్దాలుగా నుంచి ఆయా గ్రామాలకు ఎమ్మెల్యేలు ,ఎంపీలు వచ్చినప్పటికీ రహదారులు అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీలు ఇస్తున్నారే తప్పా అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### ప్రభుత్వ పాఠశాల మూసివేతతో విద్యకు దూరమైవుతూ ...

జామచెట్లభావి, కొండాపురం గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలు ఒకటోవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు తరగతులు ఉండేవి. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని గత 8 ఏళ్ల క్రితం ఈ పాఠశాలను అప్పటి ప్రభుత్వం మూసివేసింది. ప్రభుత్వ పాఠశాల బలోపతం చేయాలంటున్న పాలక ప్రభుత్వాలు నేడు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని పలువురు అంటు న్నారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలు లేక విద్యార్థులు మోత్కూరు

### ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించాలి



మా గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల దాదాపు 8 ఏళ్ల క్రితం విద్యార్థులు తక్కువ ఉన్నారని షాక్ "తో అప్పటి ప్రభుత్వం మూసి వేసింది... నాటినుండి నేటి వరకు ఇక్కడ ప్రభుత్వ పాఠశాల లేక విద్యార్థులు ప్రైవేట్ వెళ్లాలంటే 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోత్కూరుకు ప్రైవేట్ పాఠశాలల పంపించవల్సి వస్తుందని...తద్వారా పాఠశాల ఫీజులు ఎక్కువ ఉండటంతో పాటు బస్సు ఫీజు కూడా చెల్లించవలసి వస్తుంది. దీంతో పేద మధ్యతరగతి విద్యార్థులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కొండాపురం, జామచెట్లబావి రెండు పాఠశాలలను తిరిగి ప్రారంభించాలి.

- మన్నె వెంకటమ్మ, కొండాపురం

వెళ్లాలంటే చిన్నపిల్లలు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించ వలసి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలైన తమ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లేక ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తే ఫీజుల భారంతో త్రీవ ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు.

### నాడు బస్సు సౌకర్యం ఉండే..నేడు లేకపాయే.

మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి నిర్మాణం కాకముందు నాలుగు దశాబ్దాల క్రితమే జామచెట్లబావి గ్రామంలో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో కు చెందిన బస్సు ఆలేరు , కొండాపురం మీదుగా జామచెట్ల బావి గ్రామానికి వచ్చి నైట్ హాల్ట్ బస్సు ఉండేది, అదేవిధంగా జనగామ డిపో చెందిన ఆర్టీసీ బస్సు గుండాల మండలం అనంతారం కొండాపురం గ్రామాల మీదుగా జామ చెట్ల బావి నైట్ హాల్ట్ బస్సు ఉండేది. మోత్కూరు పట్టణ ప్రజలు ఆలేరు, జనగాం వెళ్లాలంటే జామచెట్లబావి గ్రామానికి వెళ్ల

### జామచెట్ల బావి నుండి రామారం వరకు బీటీ రోడ్డు వేయాలి



జామ చెట్ల బావి నుండి కొండాపురం గ్రామం మీదుగా గుండాల మండలం రామారం గ్రామం వరకు బిటి రోడ్డు వేయాలి. ఇక్కడ బీటీ రోడ్డు లేక గత నాలుగు దిశబ్దాల నుంచి మట్టి రోడ్డులో మగ్గుతున్నాం.. ఎన్నికలు వచ్చినప్పుడే మా గ్రామానికి రోడ్డు వేస్తామని చెప్పి రాజకీయ నాయకులు మాయ మాటలు చెప్పి ఎన్నికలలో గెలిచిన తర్వాత జాడ కనిపించకుండా పోతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ గుంతలమయ రోడ్డులో నీరు చేరి రాకపోకలకు త్రీవ ఇబ్బందులు కలుగుతుంది. రానున్న ఎన్నికల్లో మా గ్రామానికి ఏ రాజకీయ నాయకుడు ఓట్లకు వచ్చినప్పుడు మొదట రోడ్డు వేయాలి ఆ తర్వాత మా గ్రామానికి బస్సు కల్పించిన తర్వాతనే ఓట్లు అడగాలని రాజకీయ నాయకులకు బుద్ధి చెప్తాం.

- బీసు భాస్కర్, కొండాపురం ప్రైవేట్ ఎంప్లాయ్.

వలసిన పరిస్థితి ఏర్పడింధని నేడు ఆ రెండు గ్రామాలకు రెండున్నర దశాబ్దాల నుంచి బస్సులో సౌకర్యం లేక హైదరాబాద్ ,నల్లగొండ ఇతర ఏ ప్రాంతానికి వెళ్లాలంటే మోత్కూరుకు ప్రైవేట్ (ప్యాసింజర్) ఆటోలు, ద్విచక్ర వాహనాలు ద్వారా మోత్కూరుకి చేరుకొని వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెక్నాలజీ మారినా నేటికీ ఆ గ్రామాలకు బస్సు లేకపోవడం దురదృష్టకరం.. గ్రామాలే పట్టుగొమ్మలు అంటున్నా పాలక ప్రభుత్వాలు రెండున్నర దశాబ్దాల నుంచి ఆ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం మా రెండు గ్రామ ప్రజలు తాము ఏం తప్పు చేశామని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# సామేల్ వీడియో అంశం తమపై ఆసత్య ప్రచారం...

## మోత్కూరు వైన్స్ షాప్ ఓనర్లు స్పస్రం

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌పై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో పై మోత్కూరు వైన్స్ ఓనర్లు, కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, ఎనగందుల స్వామి, కొణతం శ్రీను, చిలుకూరి పాపయ్య లు స్పందించారు. మంగళవారం నాడు వైన్స్ ఓనర్లు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ 14 నెలల క్రిందట తాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుసుకొని ఎమ్మెల్యే ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెల్లడించారు. తమతోపాటు బాల ఉగ్రస్వామి వైన్స్ షాప్ మాజీ భాగస్వామి, గ్యాస్ డీలర్ రంగయ్య



ఉన్నట్లు పేర్కొన్నారు. తమకు తెలియకుండా రంగయ్య ఇప్పటికే 8 నెల క్రితం తన వాటా 25% వదిలి షాపు నుంచి తప్పుకున్నట్లు చెప్పారు. వీడియో తీసిన ఉద్దేశం అర్థం కాలేదని ఇప్పుడు సోషల్ మీడియాలో దానిని పెడుతూ ఎమ్మెల్యే సామేల్ రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అది ఏ సంద ర్భంలో తీసిన తీసిందో కూడా స్పష్టత లేదని కానీ .ఎమ్మెల్యే మమ్మల్ని డబ్బులు అడిగినట్లు ఉన్నదని ... ఎమ్మెల్యే మమ్మల్ని డబ్బులు ఏనాడు అడగలేదన్నారు. తాము కలిసినప్పుడు మాత్రమే వైన్స్ షాపులు ఏలా నడుస్తున్నాయని ఎమ్మెల్యే ఆరా తీసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తమ విషయంలో పూర్తి సహకరిస్తున్నా రనరానీ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మొదట నుంచి కష్టపడ్డా కాంగ్రెస్ కార్యకర్తలను కష్టాన్ని ఎమ్మెల్యే గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు సామాజిక వైరల్ చేసిన వ్యక్తిపై చటపరమైన చీరలు తీసుకొని తాము పోలీస్ స్టేషన్ లో వైన్స్ ఓనర్లు, కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమం అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), జూన్ 10 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెఎస్ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 140 మంది లబ్ధిదారులకు చెక్కు లను, 350 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొని బిల్లులను పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో పేర్లు లేని వారు ఎవరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఏడాది మండలానికి 400 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, దీనితో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం తహశీల్దార్ లావణ్య డిప్యూటీ తహశీల్దార్ సఫియోద్దీన్ ఆర్ఐ మల్లికార్జునరావు మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మాజీ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ మండల నాయకులు ముద్దసాని సిద్ధులు, కందడి అనంతరెడ్డి భాషబోయిన పాపయ్య తండ నరసింహ కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








దేవరకొండ యువజన నాయకులు బిఆర్ఎస్వి దేవరకొండ డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్

## గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించండి

**ఎమ్మార్పీఎంఎస్, దేవరకొండ మండలం ఇంచార్జ్ బొజ్జ చిన్న మాదిగ**

**దేవరకొండ, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం స్థానిక హరిజనవాడలో జరిగినది సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల దేవరకొండ మండలం ఇంచార్జ్ బొజ్జ చిన్న మాదిగ




హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించి అంగరంగ వైభవంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. దేవరకొండ మండలం అంతటా ఎమ్మార్పీఎస్ నూతన దిమ్మల నిర్మాణం చేసుకోవాలని పిలుపునివడం జరిగింది ఈ కార్యక్రమంలో

ఎం.ఎస్.పి దేవరకొండ నియోజకవర్గం, ఇన్చార్జ్ ,మారుపాక గోపాల్, మాదిగ. దేవరకొండ నియోజకవర్గ ఎంఎస్ఎఫ్ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్, కొత్తమ్ శేఖర్ మాదిగ. ముదిగొండ సిద్దు మాదిగ. కొత్తం సాయి మాదిగ కొత్తం వీరేశం మాదిగ కొత్తం శ్రీకాంత్ మాదిగ, గుర్జిగాల రవి బిక్షపతి బాలు. తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు

**- నకిరేకల్ నియోజకవర్గ బిజెపి నాయకులు**

**చిట్యాల రూరల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర ఎస్సీ మోర్చా ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్




నియోజకవర్గ బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్. జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు. కట్టంగూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలం నాగరాజు. మండల ఉపాధ్యక్షులు పందుల యాదగిరి. కావేటి నాగ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంలో పురుగుల బియ్యం

**రంగారెడ్డి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో మంగళవారం అందజేసిన రేషన్ బియ్యం పురుగులు పట్టి ఉండడంతో ఆ రేషన్ డీలర్ పరిధిలోని మహిళలు సర్వోత్తర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకంలో పురుగులు పెట్టిన బియ్యం రావడమేందని డీలర్ను నిలదీశారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసేందుకు ప్రయత్నం చేస్తుంటే డీలర్లు అక్రమాలకు పాల్పడి దారులకు పురుగులు పెట్టిన బియ్యాన్ని అందజేసి నాణ్యమైన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని మహిళలు ఆరోపించారు. నిరసన చేస్తూ షాప్ ముందు బైఠాయించి రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు తీసుకోకుండా అడ్డుకున్నారు స్థానిక ఎమ్మార్వో అవసరమైతే ఆర్డిఓ కలెక్టర్లు కూడా రేషన్ బియ్యాన్ని తనిఖీ చేసి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అక్రమాలకు పాల్పడుతున్న డీలర్లను అడ్డుకోకపోతే లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు.

## నల్లగొండలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రైలు

**తీవ్ర అసౌకర్యానికి గురైన ప్రయాణికులు**

**నల్లగొండ,జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** సాంకేతిక లోపం కారణంగా జన్మభూమి ఎక్స్ ప్రెస్ నల్గొండ రైల్వే స్టేషన్లో మంగళవారం 45 నిమిషాలు అర్ధాం తరంగా నిలిచి పోయింది. ఇంజిన్ ఫెయిల్ కావడంతో ట్రైన్ కొనసాగలేక పోయింది. ఈ ఘటనతో రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వెంటనే స్పందించిన రైల్వే అధికారులు మరో ఇంజన్ ఏర్పాటు చేసి రైలును గమ్యస్థానానికి పంపేందుకు ప్రయత్నాలు కొనసాగించారు.



# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముదిగొండ రోడ్డు వద్ద పెద్దగట్ట గ్రామానికి చెందిన 10మంది లబ్ధిదారులకు 13లక్షల రూపాయలు,అంబా భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 32 లక్షల రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను 30మంది లబ్ధిదారులకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారి పునరావాసం కొరకు చింతపల్లి గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూములకు ఆయా రైతులకు ప్రభుత్వం నుంచి 84లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను 09 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దగట్టు, అంబా భవాని,నక్కలగండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు





నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు

ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు నక్కలగండి ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని ప్రభుత్వం పరిహారం అందిస్తుందని అన్నారు.

భూములు కోల్పోయి నష్టపరిహారం రాని రైతులకు, భూనిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం,పునరావాసం కల్పిస్తుందని అన్నారు. అనంతరం నియోజక వర్గంలో నిర్మాణ దశలో ఉన్న వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై వివిధ దశల్లో ఉన్న భూ సేకరణ పనుల పూర్తికి ఫారెస్ట్ అనుమతులు తదితర అంశాలపై నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్సీ భద్రు,ఈ ఈ నెహ్రూ నాయక్, రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ ఎస్ డి సి యూనిట్ -1 నీల, డి ఎఫ్ ఓ రాజశేఖర్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎఫ్ డి ఓ సంగీత, ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతం దేవరకొండకు మంత్రి పదవి రాకపోవడం బాధాకర పరిణామం

**దేవరకొండ, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం సాధనలో గిరిజన సమాజం అత్యంత కీలక పాత్ర పోషించినది. ముఖ్యంగా నల్లమల అరణ్య ప్రాంతంలో ఉన్న దేవరకొండ నియోజక వర్గం, దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉండి, వెనుకబాటులోనే మిగిలిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు, నమ్మకంగా ఓటు హక్కును వినియోగించారు. అయినప్పటికీ ఈ ప్రాంతానికి మంత్రిత్వ పదవి రాకపోవడం బాధాకరమైన విషయమే. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన ప్రజలు అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ప్రాథమిక సౌకర్యాలు, రోడ్లు, విద్య, వైద్యం వంటి అంశాల్లో ఇప్పటికీ చాలా వెనుకబడి ఉన్న ఈ ప్రాంతానికి ఒక మంత్రి పదవి వస్తే, అది మార్పు కోసం ఒక మైలురాయిగా నిలిచేది. గిరిజనులు, పేదలు, రైతులు ఎదుర్కొం టున్న సమస్యలకు ఒక దిశానిర్దేశం కావాల్సిన అవసరం ఇప్పుడు మరింత పెరిగింది మంత్రివర్గంలో ప్రాంతీయ సమతుల్యత అవసరం ఉంది రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే అన్ని ప్రాంతాల వాణిని వినిపించేలా మంత్రివర్గాన్ని రూపొందించాలి దేవరకొండ వంటి వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ఈ దఫా మంత్రి పదవి దక్కకపోవడం గిరిజనుల మనోభావాలను నొప్పించిన అంశం. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, దేవరకొండకు న్యాయం జరగాలని గిరిజనులు, నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. దేవరకొండకు న్యాయం జరిగే దిశగా ప్రభుత్వం ప్రగతిపథంలో అడుగులు వేయాలని మనం కోరుకుందాం..

# నల్గొండ జిల్లా కేంద్రంలో "అమ్మ మాట అంగన్వాడి బాట"

**నల్లగొండ, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్య కార్యక్రమాల ద్వారా లబ్ధి






పొందేందుకు 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ దగ్గర్లోని అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3 వ అంగన్వాడి కేంద్రం పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..గర్భిణీస్త్రీలు, బాలింతలు, 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరికోసం ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నదని,ప్రత్యేకించి చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా, తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందిచాయని, వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు .అందువల్ల తప్పనిసరిగా 5 సంవత్సరాలలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపివో హరిత,స్థానిక ప్రజా ప్రతినిధులు సుభాష్, తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పోరాటం ఫలితమే ఏబిసి వర్గీకరణ

**ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కొండమల్లేపల్లి ఇంచార్జి పోలేని యాదయ్య మాదిగ**

**దేవరకొండ, చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు పాలకేంద్రం గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఉద్యమానికి అండగా సమాజ రుణం తీర్చుకునే దిశగా ముందుకు సాగుదాం అన్ని పోలేని యాదయ్య ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కొండమల్లేపల్లి మండల ఇన్చార్జి కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుళ్ల ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు ఎమ్మార్పీఎస్ భవిష్యత్ ప్రయాణం అంతా అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు



సాగుదామని ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ జాతికి అందించిన ఈ విజయానికి జాతి యావత్తు ఆయనకు రుణపడి ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలనే ఏజెండాగా అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయాలని అదే విధంగా జులై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ కొండమల్లేపల్లి మండల ఉపాధ్యక్షులు కూర సాలయ్య మాదిగ, చిన్న అడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు మాదిగ,సీనియర్ నాయకులు అందుగుల జానయ్య మాదిగ, ఎలిమినేటి రాములు మాదిగ, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు అందుగుల శ్రీను మాదిగ, గడ్డం గిరి మాదిగ, వస్కుల యాదయ్య మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** పాఠశాల విద్యను పటిష్టపరచడం లో భాగంగా విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు,ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలని ,అలాగే ప్రతి కేజీబీవీ, వారీగా విద్యార్థుల నమోదు వివరాలను సమర్పించాలన్నారు.

మంగళవారం ఆమె ఉదయాదిత్య భవన్లో విద్యాశాఖ అధి కారులతో పాటు ,మండలాల ప్రత్యేక అధికారుల తో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షించారు.పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల నమోదు,టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాలు, మధ్యాహ్న భోజనం,విద్యార్థుల యూనిఫామ్,భవిత కేంద్రాల



సంసిద్ధత,మధ్యలో బడి మానేసేవారు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. 12 న పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా 12,13న టీచర్లు,తల్లిదండ్రుల మెగా సమావేశాలు



నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా చర్యలు చేపట్టాలని, పాఠశాల సెలవుల తర్వాత చాలా మంది బడి మానేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ తిరిగి బడిలో చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రతి పాఠ శాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. అంగ న్వాడీ కేంద్రాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించాలని చెప్పారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి,ఎం ఈ వోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు ఏళ్ల బాబు కిడ్నాప్

**నల్లగొండ,జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు ఏళ్ల బాబును కిడ్నాపర్లు కిడ్నాప్ చేసారు.బాలుడిని ఒక ముసలామె ఆటోలో ఎక్కించుకొని వెళ్లినట్టు సిసి పుటేజ్‌లో ఆధారాలు సేకరించారు. నల్లగొండ పట్టణంలోని హెూటల్స్, లాడ్జింగ్,రైల్వే స్టేషన్,బస్ స్టాప్ లలో పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు. కిడ్నాపర్లు భువనగిరి బస్టాండ్లో తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి, కిడ్నాపర్లలో ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బాబుతోపాటు కిడ్నాపర్ల కోసం భువనగిరి పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.






## రైతులు రెవిన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

**చిట్యాల, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ క్రిష్ణ అన్నారు. మంగళవారం మండలం లోని సుంకెనపల్లి గ్రామంలో మంగళవారం రోజున తహసీల్దార్ జి. క్రిష్ణ నాయక్ సమావేశం లో మాట్లాడుతూ గ్రామంలో భూసమస్యలతో ఇబ్బంది పడుచున్న రైతులు ఈ సదస్సు లను వినియోగించు కోవాలని అన్నారు. మండల స్థాయి లో పరిష్కారం కాని సమస్యలను RDO స్థాయిలో పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు యాకారి లింగస్వామి, మగ్రి రవీందర్,బాతరాజు జంగయ్య, బాత్క మల్లయ్య, గుడ్డేటి జంగయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పారిశుద్ధ్య పనులు

### ఈనెల 12న పాఠశాలలు పునః ప్రారంభం

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ల ఆదేశాల మేరకు 45 రోజుల తర్వాత ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న సందర్భంగా మున్సిపాలిటీలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత,



ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంగన్వాడి కేంద్రాలలో, మంగళవారం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ కింద పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల లోపల, బయట శుభ్రం చేశారు. పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు అధికారి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెడ్మాస్టర్ లతో కోఆర్డినేషన్ చేసుకొని గ్రామ పంచాయతీ ఎంపీడబ్ల్యు సిబ్బందిచే పాఠశాలలో శానిటేషన్ పనులు చేశారు. పిచ్చి మొక్కలు తొలగింపు, క్లాస్ రూమ్ లో క్లీనింగ్, ఎలక్ట్రికల్ సంబంధించిన సమస్యలను క్లియర్ చేసే పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఊట్కూరు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మున్సిపల్ కన్వీనర్‌గా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
మునుగోడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నూతన కన్వీనర్ గా పార్టీ సీనియర్ నాయకుడు లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ని పార్టీ సీనియర్ నాయకులు ఎంపిక చేస్తూ మంగళవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో



మున్సిపాలిటీ కన్వీనర్‌గా నియమించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కి, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఊడుగు మల్లేశం, ముట్కులోజు దయాకరాచారి, సుర్కంటి రాంరెడ్డి, తాడూరి పరమేష్, తొర్పునూరి నరసింహ, కొయ్యడ శేఖర్, ఎంఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులను విడతల వారీగా మంజూరు చేస్తుందని తెలిపారు. మొదటి విడతగా రూ. 1 లక్ష మంజూరు అవుతుందని, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. తక్కువ వ్యయంతో, నాణ్యతతో 400-600 చ.అ.లోపు ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పురోగతిని ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేస్తూ, దశల వారీగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి



నేరుగా జమ చేయనున్నట్లు చెప్పారు. హౌసింగ్ అధికారులు లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్ సింగ్, ఎంపీడీవో సందీప్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరిలో కాలి బాటలు తీయడం వల్ల అధిక దిగుబడులు

### వ్యవసాయ శాస్త్రవేత్తలు బద్రునాయక్, అనిల్ కుమార్‌లు

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
వరిలో కాలి బాటలు తీయడం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ బధ్రునాయక్, డాక్టర్ అనిల్ కుమార్ లు తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా. బద్రు నాయక్, డా. అనిల్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి, వరిలో కాలిబాటలు తీయడం ద్వారా గాలి వెలుతురు మొక్కలకి బాగా తగిలి అధిక దిగుబడి వస్తుందని, వరిలో నారు పోసుకునేటప్పుడు బెడ్స్ ఏర్పాటు చేసుకొని నారు పోసుకోవాలని సూచించారు, అలాగే వరిలో కాండం తొలుచు పురుగు కనిపించినప్పుడు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టి ఎకరాకు నాలుగు నుంచి ఐదు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పరచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారంను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. మండల ఉద్యానవన శాఖ అధికారి కవిత మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజన్ కు ముందే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామమని, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో తంగేడు, జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారని, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని వేసి ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలని సూచించారు. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని, కూరగాయల పంటలను కూడా సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. అదే విధంగా చౌటుప్పల్ పిఏసిఎస్ లో రైతులకు కావలసిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# అయ్యప్ప దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ శ్రీ సత్య దేవాసహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో 10 వ వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గోపూజతో ప్రారంభమయ్యాయి. దేవాలయ మూల విరాట్లకు పంచామృత అభిషేకములు, గణపతి హెూమం చేసి ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు. గుర్రం వెంకటేశం – విమల దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం తిరందాసు రామలింగం సుశీల కుటుంబ సభ్యులచే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి, బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్, బొబ్బిళ్ళ మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, తాడూరి పరమేష్, తూర్పునూరు నరసింహ, మునుకుంట్ల సత్యనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి



బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి, కర్నాటి శ్యామ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# అంబిటాస్ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

### విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
### విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి
### బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
ఎలాంటి అనుమతులు లేకుండా అంబిటాస్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున చౌటుప్పల్ మండలం లోని అంబిటాస్ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఇలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేసి బుక్స్ ను మండల విద్యాశాఖ అధికారులతో సీజ్ చెప్పేయడం జరిగింది ఈ సందర్భంగా దాసరి ప్రకాష్ తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారాని , అనుమతులు లేకుండా అంబికా స్కూల్లో అమ్ముతూ విద్యా వ్యాపారాన్ని




కొనసాగుతున్నారని విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ము కాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని విద్యా వ్యాపారం కాకుండా




విద్య అందరికీ అందేలా విద్యాభ్యాసం ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్,వరుణ్ మండల కమిటీ సభ్యులు చీమకండ్ల కిషోర్ ,జయంత్ ,వెంకట్, సిద్దు, మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కారించి, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి మెమోరండం

**చౌటుప్పల్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కోరినారు.

మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ కు సంఘం ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నదని ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని, మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పనులను పేదలకు, వ్యవసాయ కూలీలకు కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి లాంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు త్రాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని, నూతన పేర్లను కూడా చేర్చాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని, పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని, సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లుగా ప్రమోషన్ ఇవ్వాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ



డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని, గత ఎనిమిది సంవత్సరాలుగా ఒకే మండలంలో పనిచేస్తున్న ఏపీఓ లను వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న ఏ పీ ఓ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన మెమోరండం ద్వారా ప్రభుత్వాన్ని నర్సింహ డిమాండ్ చేసినారు.




# కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమూచిత న్యాయం

**ఎల్ బి నగర్,జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీ బీసీలకు సమూచిత న్యాయం జరుగుతుందని ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీ పల్లె అజయ్ కుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మంత్రి వర్గ విస్తీర్ణలో ఇద్దరి ఎస్సీలకు ఒక బీసీకి క్యాబినెట్లో స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలుకు అగ్ర ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలు చేస్తుందన్నారు. కొత్తగా చేరిన ముగ్గురితో కలిపి మొత్తం 14 మంది మంత్రులలో 8 మంది ఎస్సీ, ఎస్టీ,బీసీలే ఉన్నారని అజయ్ కుమార్ తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ క్యాబినెట్ విస్తరణ చేయడం హర్షనీయమని అన్నారు. కొత్తగా ప్రమాణం చేసిన వారిలో ఇద్దరు ఎస్సీలు. అడ్లూరి లక్ష్మణ్ మాదిగ, గడ్డం వివేక్ మాల సామాజిక వర్గానికి చెందిన వారుకాగా వాకిటి శ్రీహరి బీసీలో అత్యధిక జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందినవారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల జనాభానే రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్నట్టు కుల సర్వేలో అధికారికంగా నిర్ధారణ కావడంతో పదవుల్లో వారికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## అంతర్జాతీయ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**సికింద్రాబాద్, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల జూన్ 12 వ తేదీన జరగబోయే అంతర్జాతీయ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మంగళవారం మసాబ్ ట్యాంక్ నందు వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అన్ని జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, కమిషన్ సభ్యులు సరిత, వందన, చందన, అపర్ణ, వచన్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పట్టణంలోని ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,(ఎం ఈ ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్ విద్యార్థులందరికీ యూనిఫామ్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పాటు విశాలమైన భవనాలు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు దోపిడీ తో




విద్యార్థులు అల్లాడిపోతున్నారని, ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాలను విద్యార్థి తల్లిదండ్రులకు వివరించారు. తమ పార్సుల విద్యను చేర్పిస్తే నాణ్యమైన విద్యను అందిస్తామని, ,జిల్లాలో ఇటీవల పదవ తరగతి పరీక్షలలో ఫలితాలలో తమ పాఠశాలలో 541 మార్కులతో ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి జయశ్రీ , మేకల శశికుమార్, మొల్కల వెంకటేశ్వర్లు, ఇండ్ల రాంప్రసాద్, దేవినేని అరవిందరాయుడు, రవీందర్ రెడ్డి, కవిత విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్‌పై తప్పుడు వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదుకు ఫిర్యాదు

**మోత్కూరు, జూన్ 10 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌పై తప్పుడు వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలని మోత్కూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ.నాగరాజు కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.
ఈ కార్యక్రమంలో పి. ఏ.సి.ఎస్.చైర్మన్ పెల్లంపూడి వెంకటేశ్వర్లు చౌదరి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రచకొండ బాలరాజు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్



పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పేలంపూడి సత్యనారాయణ చౌదరి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, స్వామి రాయుడు, బండారు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటూ పైసా వసూల్లా ...

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** "ప్రజాపాలన అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ పైస వసూల్ పాలన చేస్తున్నాడని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ, సామేల్ చూస్తే, తుంగతుర్తి నియోజకవర్గ వ్యాపారస్తులు నయీమ్



"ను చూసి భయపడినట్లు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు నీతులువల్లించి, ఎమ్మెల్యే పదవి వచ్చిన తర్వాత, తన సొంత పార్టీ నాయకులనే ఏజెంట్లుగా పెట్టుకొని దందాలు చేస్తున్నాడని ఆరోపించారు మరోకవైపు, మద్యం రేట్ల పెంచి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపితే, వైన్స్ వ్యాపారస్తుల దగ్గర ఎమ్మెల్యే దాదాగిరి చేసి, మాములు వసూలు చేయడం సరైన విధానం కాదన్నారు. "నిన్ను ప్రజలు గెలిపించింది తుంగతుర్తి ప్రజలకు సేవ చేయడానికి, వసూలు చేయడానికి కాదు కదా ప్రశ్నించారు. చేసిన పని కళ్ళ ముందు కనిపిస్తుంటే "మార్ఫింగ్" అనడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ప్రజాసమస్యలపై దృష్టి పెట్ట కుండా పైసా వసూల్ చేస్తున్న సామేల్, ప్రజల సంక్షేమాన్ని మరవడం సిగ్గుచేటని, విమర్శించారు.



## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు అవాస్తవం

**- గుండగోని రామచంద్రు గౌడ్**

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజక శాసనసభ్యులు మందుల సామేల్ పై తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. మంగళవారం నాడు మోత్కూరులో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామచంద్రు మాట్లాడుతూ గత 5 దశాబ్దాలు నుంచి అట్టడుగు వర్గాల సమస్యలపై రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించిన బహుజన బిడ్డ సామేల్ నే అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారుడుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంపితే ఇక్కడి ప్రజలు గౌరవించి 52వేల ఓట్ల మెజారిటీ తో గెలిపిస్తే ఇక్కడ కొంతమంది పని గట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు సోషల్ మీడియా లో, కొన్ని టివిలో సామేల్ పై తప్పుడు ప్రచారాలు చేయడం తగదని అన్నారు బడుగు,.బలహీన వర్గాల కుటుంబంలో జన్మించిన వ్యక్తి సామేల్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది తప్పుడు ప్రచారం ఇంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే"ను మర్యాద పూర్వకంగా కలిసినట్టు కలిసి దొంగచాటు వీడియోలతో తప్పుడు సంభాషణంగా చిత్రీకరించి, బ్లాక్ మెయిల్ చేస్తే ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు
గత. పదేళ్లు తుంగతుర్తి నియోజక వర్గంలో ల్యాండ్, ,భూకబ్జాలు, దొంగనోట్లు అన్ని రకాల దందాల్లో కమిషన్ల అలవాటు చేసిన బి.ఆర్.ఎస్. పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ,ప్రజాప్రతినిధుల మీద ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.
ఈకార్యక్రమంలో పి. ఏ .సి.ఎస్.చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు చెచిదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి,,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి,,మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకి శాల అనిల్, ,గుండు శ్రీను నేత, ,అన్నెపు నర్సింహా,పల్లపు సమ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లు పాలోజు శేఖరా చారి,బందేల రవి,బయ్యని రాజు,పొలినేని స్వామి రాయుడు,వెంకట్ రెడ్డి,గడ్డం సోమనర్సయ్య, జంగ నాగయ్య,, మల్లేష్, ధర్మయ్య, ,సత్తిరెడ్డి,, రాము,పెద్ద గోపాల్,డేగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా చింతల ఉపేందర్ రెడ్డి నియామకం

**మోత్కూరు, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):**
టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన చింతల



ఉపేందర్ రెడ్డిని నియమిస్తూ జాతీయ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంపి ,కే.సి. వేణుగోపాల్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.
ఉపేందర్ రెడ్డి ఎన్. ఎస్ .యు. ఐ, యూత్ కాంగ్రెస్ లలో జిల్లా రాష్ట్ర స్థాయి పదవులలో కొనసాగి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.
చిన్న వయస్సులోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవి పొందడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మంగళవారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్పగించిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు పార్టీ కోసం నిరంతర కృషి చేస్తానన్నారు.
తన నియమాకానికి సహకరించిన జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.






## మున్సిపాలిటీ పనులను పరిశీలిస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక నోడల్ ఆఫీసర్ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్

**మోత్కూరు: జూన్ 10 (వార్త వేదిక సూర్య):** 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా మోత్కూరు పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను నోడల్ ఆఫీసర్ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్ పరిశీలించారు. మోత్కూరు మున్సిపాలిటీలో నార్కెట్ పల్లి రోడ్డులో మురికినీటి కాల్వలు, స్టోరూమ్ వాటర్ డ్రైనేజ్ పనులను పరిశీలన , పరిసర పరిశుభ్రతలో భాగంగా కొత్త బస్టాండ్ ఆవరణలో పరిసరాలను పరిశీలించారు., మెప్మా రిసోర్స్ పర్సన్ ఎస్ . హెచ్ .సి.గ్రూప్ సభ్యులతో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తకు సంబంధించిన రాజేశ్వరరావు అవగాహన కల్పించారు. అనంతరం తడి, పొడి చెత్త సేకరణ పై ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. జంక్షన్ డెవలప్మెంట్ కు ప్రత్యేక చర్యలు చేపట్టవల్సిందిగా ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ ,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలను మోసం చేసింది

**టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య**

**మోటకొండూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులతో సమావేశం**

**ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్**

**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలను మోసం చేస్తుందని బి అర్ ఎస్ పార్టి మోటకొండూరు మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. బి అర్ ఎస్ నాయకులతో కలిసి మోటకొండూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కొరకు ఆడబిడ్డలకు లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు, నేడు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి చెక్కులు



పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మీ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇస్తానన్న బంగారం ఏమైందని వారు గుర్తు చేశారు. ఇప్పుడు మీరు పంపిణీ చేస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన పథకమే అని మీరు కొత్తగా ఇచ్చేది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికైనా ఆడబిడ్డలకు మీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ ,మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి జీవీలికపల్లి వెంకటేష్, ఆలేరు నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్ ,మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, బిఆర్ఎస్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి దడిగా మధు, బిఆర్ఎస్ మండల నాయకులు పల్లపు మధు ,భూమాండ్ల పాండు, బోట్ల ప్రశాంత్ ,వంగపల్లి సురేష్, నాంపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం


**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ఇందిరాల గ్రామం మో ౹రి వా ని కుంట తండాలో రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణం మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు . అనంతరం అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు పోతరాజుల విన్యాసాల మధ్య గొప్ప వాయిద్య మధ్య. అంగరగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్ ,పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ



పాక వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ బండి కృష్ణ,మండల నాయకులు నోముల మాధవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్ ధర్మకర్తల మండలి ఇస్లావత్ రాజు నాయక్, బరమావత్ శ్రీకాంత్ నాయక్, గుగులోతు మహిపాల్ నాయక్, కేశవత్ వీరయ్య నాయక్, ధరావత్ ప్రవీణ్ నాయక్, దిరావత్ పరమేష్ నాయక్, గుగులోతు దేవా నాయక్, ధరావత్ రవి నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన ఏజెన్సీ పాఠశాల స్కావెంజర్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు, వంట ఏజెన్సీ లకు,స్కావెంజర్స్ కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల్లో మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి ప్రారంభించటం జరిగినది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి



మండల విద్యాధికారి మాట్లాడుతూ..పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ విషయం లోను వర్షాకాలంలో పాటించ వలసిన నియమాల గురించి వంట ఏజెన్సీ వారికి తగు సూచనలు చేయటం జరిగినది. స్కావెంజర్స్ పాఠశాలలో పరిసరాల శుభ్రత మొక్కల పెంపకం,వారి బాధ్యతల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కురెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. దామోదర్ ,రిసోర్స్ పర్సన్ పి.రమేష్,అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు,వంట ఏజెన్సీ వారు, స్కావెంజర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు (ఎం), జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం సీతారాంపురం జడ్పీహైస్కూల్ 1982-1983 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరయ్యారు. పాఠశాల పూర్వ ఉపాద్యాయులు దయాకర్ రెడ్డి, సత్యనారాయణ, దీపక్ రెడ్డిలకు పూర్వ విద్యార్థులు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు మాజీ ఎమ్మెల్యేకు శాలువతో



కప్పి సన్మానం చేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటు,వారి బాగోగులు,స్థితిగతులు తెలుసుకొని భావోద్వేగాలతో లోనయ్యారు ఎవరికి ఏ ఆపద వచ్చిన కలిసిమెలిసి తోడుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 20 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత

**ఆత్మకూరు (ఎం), జూన్ 10 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని పాత ఊరుకి చెందిన వేముల శ్రీను నిన్న మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, ఎస్సి సెల్ పట్టణ అధ్య క్షులు కూరెళ్ళ అనిల్,కాంగ్రెస్ నాయకులు



మురారిశెట్టి మల్లేశం,రంగ శ్రీను,తవిటి వెంకన్న, రాగటీ సత్యనారాయణ, మోలుగురీ సత్యనారాయణ,కొంగరి పరుషరాములు,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్,వేముల గణేష్, చేపూరి సోమేశ్వర్ సాయి,వింజమూరు నరసింహ,గట్టు జ్ఞానేశ్వర్,వేముల వెంకన్న, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No:TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**